# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 25-04-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.**
2. **పీపీపీ విధానంలో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు.**
3. **పహల్గాం ఉగ్రదాడి దేశం మొత్తానికి క్షోభ కలిగించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ అన్నారు.**
4. **హైదరాబాద్ వేదికగా భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క స్పష్టం చేశారు.**
5. **హైదరాబాద్ స్థానిక సంస్థలకోటా ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఈ ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతుంది.**

==========================

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్‌పై భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ తీసుకున్న చర్యలకు పార్టీలకు అతీతంగా నాయకులు మద్దతు తెలిపారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి దృష్ట్యా న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇస్తామని భరోసా ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడిపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడడం, టూరిజం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగిందన్నారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు.

--------------------------

పీపీపీ విధానంలో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలు సాధించాలన్నా..., రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా రావాలన్నా..., ఈ విధానమే ఉత్తమ మార్గమని చెప్పారు. సచివాలయంలో నిన్న పీపీపీ విధానాన్ని విస్తృతం చేసే అంశాన్ని అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా ఒక యూనిట్‌గా జాతీయ రహదారులను అనుసంధానిస్తూ రహదారులు నిర్మాణం, పోర్టులు, వైద్యరంగం, పర్యాటకం, మౌలిక సదుపాయాల కల్పనలో పీపీపీ విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.

---------------------------

పహల్గాం ఉగ్రదాడి దేశం మొత్తానికి క్షోభ కలిగించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ అన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన నెల్లూరు జిల్లా కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదనరావు, విశాఖపట్ణంకు చెందిన చంద్రమౌళి మృతదేహాలకు ఆయన నిన్న నివాళులర్పించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. బాధితులు తమ బాధను చెప్పుకున్నప్పుడు నోటివెంట మాటలు రాలేదన్నారు. ఇది అందరి బాధ్యత అని, ఇది పూర్తిగా ఖండిచాల్సిన విషయమన్నారు. పార్టీలకు అతీతంగా ఈ మారణ హోమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిస్తూ...

...వాయిస్: 32 సెకన్లు

---------------------------

హైదరాబాద్ వేదికగా భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్ మాదాపూర్ హెచ్ ఐసీసీలో మంత్రి ఉత్తమ్ కుమార్‌తో కలిసి భారత్ సమ్మిట్ కార్యక్రమాల షెడ్యూల్ ను ప్రకటించారు. భారత్ సమిట్‌లో వంద దేశాలకు సంబంధించి 458 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ప్రపంచ ప్రతినిధులకు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామని ఆయన పేర్కొన్నారు. రెండురోజుల పాటు వివిధ కార్యక్రమాలుంటాయన్న ఆయన భారత్ సమ్మిట్ నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వానికి గొప్ప అవకాశంగా అభివర్ణిస్తూ....

...వాయిస్: 34 సెకన్లు

---------------------------

శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో రేపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మత్స్యకార భరోసా నిధులు పంపిణీ చేయనున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుడగట్లపాలెంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను మంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మత్స్యకారులకు కనీసం బోట్లు, వలలు కూడా పంపిణీ చేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గతంలో ఇచ్చిన మత్స్యకార భరోసా మొత్తాన్ని రెట్టింపు చేశామని తెలిపారు.

---------------------------

మావోయిస్టులు హింసాత్మక ప్రవృత్తిని వీడి... జన జీవన స్రవంతిలో కలిసి పోవాలని మల్టీ జోన్ -1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి కోరారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన 14 మంది మావోయిస్టులకు వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో 25 వేల నగదు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్తులో వారికి అన్ని విధాలా అండగా ఉంటామని... హామీ ఇచ్చారు. గత ఏడాదిలో 250 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా పార్టీని వీడి సమాజంలో కలిశారని తెలియజేస్తూ...

...వాయిస్: 33 సెకన్లు

---------------------------

హైదరాబాద్ స్థానిక సంస్థలకోటా ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోఓట్లు లెక్కించనుండగా... ఉదయం 8 గంటల నుంచి ఆ ప్రక్రియ జరుగుతుందని ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లను పరిశీలించి కౌటింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. భారతీయ జనతా పార్టీ నుంచి డాక్టర్ గౌతంరావు, ఎమ్ఐఎమ్ నుంచి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ పోటీ పడ్డారు. మ్నెన్న జరిగిన పోలింగ్‌లో మొత్తం 112 ఓట్లకుగాను 88 ఓట్లు పోలయ్యాయి. 66 మంది కార్పొరేటర్లు, 22 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బ్యాలెట్ పద్దతిలో పోలింగ్ జరగగా.... ప్రాధాన్యత క్రమంలో ఓట్లు లెక్కించనున్నారు. ఉదయం 10 గంటల వరకు తుది ఫలితం తేలే అవకాశం ఉంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి బి. శేఖర్ ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్.... 32 సెకన్లు....

కాగా ... తెలంగాణలో రానున్న 24 గంటల్లో ఎండల తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగా ఉండే వీలుందని వెల్లడించింది.

---------------------------

ఐపీఎల్ 18 సీజన్‌లో భాగంగా చిన్నస్వామి స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. 206 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన రాజస్థాన్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 194 పరుగులకే పరిమితమైంది.

=====================